GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

ఏపీలో గెలుపు ఆ పార్టీదే..
ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు విడుదల..

టి మీడియా,జూన్ 1,అమరావతి:

ఏపీ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఎన్నడూ లేని విధంగా ఈసారి ఏపీలో ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. గెలుపుపై అటు అధికార పక్షం నేతలు, ఇటు కూటమి నేతలు ఫుల్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. మరోసారి అధికారం మాదే అని వైసీపీ నాయకులు, ఈసారి విజయం పక్కా అని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎవరి అంచనాలు నిజం కానున్నాయి? అన్నది జూన్ 4న తేలనుంది.అందరి దృష్టి ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ పైనే ఉంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఏ విధంగా ఉన్నాయి? ఏ సర్వే సంస్థ ఏం చెబుతోంది? అధికారం ఎవరికి దక్కనుంది? అనేది హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయి. సంస్థల వారిగా ఎగ్జిట్ పోల్స్ ఈ విధంగా ఉన్నాయి..2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలను అంచనా వేసే ఎగ్జిట్ పోల్స్ ను సర్వే ఏజెన్సీలు ప్రకటించాయి. లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అంచనాలను వెల్లడించాయి. కొన్ని ప్రముఖ సంస్థల సర్వేల అంచనాలు దాదాపుగా ఎన్నికల ఫలితాలతో సరిపోలిన సందర్భాలు ఉన్నాయి. అందుకే, ఇప్పుడు దేశంలో ఎగ్జిట్ పోల్స్ పైనే అందరి దృష్టి ఉంది.



EXIT PULSE 2024- ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ

సర్వే సంస్థ	YCP	TDP+	OTH
POLL PULSE	05	20	0
Q MEGA	20-24	01-05	0
HMR	13-17	08-12	0-1
PEOPLE PULSE	3-5	20-22	0
INDIA TV AP	3-5	20-22	0



EXIT PULSE 2024- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

సర్వే సంస్థ	YCP	TDP+	OTH
NATIONAL FAMILY	65-71	104-110	0
ATMA SAKSHI	98-116	59-77	0
RING 2POLL	60	115	0
Q MEGA	120	50-60	0
HMR	91-101	73-83	1-2

ఎగ్జిట్ పోల్స్
ఫలితాలు విడుదల

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి ?



2024 లోక్‌సభ (543)	
EXIT PULSE	
Times Now	
NDA	352
I.N.D.I.A	92
OTH	99
Republic Matrize	
NDA	353-368
I.N.D.I.A	118-133
OTH	43-48



2024 లోక్‌సభ (543)	
EXIT PULSE	
Republic PMARQ	
NDA	359
I.N.D.I.A	154
OTH	30
NDTV Poll of Polls	
NDA	371
I.N.D.I.A	125
OTH	47

టి మీడియా,జూన్ 1,ఢిల్లీ :

దేశం మొత్తం ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చేశాయి. ఏడు దశల ఎన్నికలు ముగియడంతో.. ఏ పార్టీకి, ఏ కూటమికి ఎన్నెన్ని సీట్లు దక్కుతాయన్న విషయంపై ఆయా సంస్థలు అంచనాలను ప్రకటించాయి.పలు మీడియా, ఏజెన్సీలు పోలింగ్ సమయంలో ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుని వీటిని విడుదల చేస్తాయి. దేశంలో మొత్తం 543 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే పార్టీ/కూటమి 272 సీట్లు గెలుచుకోవాలి. బీజేపీకే సర్వే సంస్థలు పట్టం గట్టాయి.ఎగ్జిట్ పోల్స్ ఎల్లప్పుడూ కచ్చితమైన గణాంకాలను చెబుతాయని నమ్మలేం. గతంలో పలు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ సంస్థలు ప్రజల మనసులో ఏముందో, ఎవరికి ఓటేశారో తెలుసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యాయి. కొన్ని సందర్భాల్లో మెజార్టీ గురించి ఆయా సంస్థలు తెలిపిన వివరాలు కాస్త అటూ ఇటూ అయ్యాయి. ఏయే సందర్భాల్లో ఎగ్జిట్ పోల్స్ విఫలమయ్యాయో చూద్దాం.

బిహార్ 2015 శాసనసభ ఎన్నికలు

బిహార్ లో 2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఆ రాష్ట్రంలో జేడీయూ తిరిగి అధికారంలోకి రాదని అన్ని సంస్థలు పేర్కొన్నాయి. 2014 లోక్ సభ ఎన్నికల్లో గెలిచి ఊపు మీదున్న బీజేపీ బిహార్ ఎన్నికల్లో గెలుస్తుందని ఆయా సంస్థలు చెప్పాయి.

తెలంగాణ ఎన్నికలు.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు

ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే

బీఆర్ఎస్‌కి ఒక్క సీటురాదు

టి మీడియా,జూన్ 1,హైదరాబాద్ :

దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చేశాయి. దేశవ్యాప్తంగా ఏడు దశల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దీంతో సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను విడుదల చేశాయి. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ హోరాహోరీ తలపడ్డాయి. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి.కాంగ్రెస్ 7 నుంచి 8 స్థానాలు.. బీజేపీ 8 నుంచి 9 కైవసం చేసుకుంటుందని ఆరా సంస్థ ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు రాదని తెలిపింది. మెదక్ పార్లమెంట్ స్థానంలో రెండో స్థానంలో నిలుస్తుందని అంచనా వేసింది. బీజేపీ అభ్యర్థి మాధవీలత గట్టిపోటీ ఇచ్చినప్పటికీ హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎం పార్టీ నిలబెట్టుకుందని వెల్లడించింది.ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, చేవేళ్ల, మల్కాజగిరి, జహీరాబాద్, సికింద్రాబాద్ స్థానాల్లో బీజేపీ గెలిచే ఛాన్స్ ఉందని ఆరా సంస్థ అధినేత మస్తాన్ వెల్లడించారు. మహబూబ్ నగర్ లో గట్టిపోటీ ఉన్నప్పటికీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ స్వల్ప ఆధిక్యంతో గెలుస్తారని జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలతో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తు తలక్రిందులైందన్నారు.



	CONG	BRS	BJP	OTH
సీఎన్ఎన్ న్యూస్ 18 తెలంగాణ - 17	05-08	02-05	07-10	00-01
ఏబీపీ EXIT PULSE	07-09	00-01	07-09	00-01
పీపుల్స్ పల్స్ తెలంగాణ - 17	07-09	0-1	6-8	00-01
ఇండియా టీవీ తెలంగాణ - 17	06-08	00-01	08-10	01-01

ఇండియా కూటమికి
295కు పైగా సీట్లు వస్తాయి
ఖర్గే నివాసంలో ముగిసిన కీలక నేతల భేటి

టి మీడియా, జూన్ 1,ఢిల్లీ :

ఢిల్లీలోని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా కూటమి నేతల భేటీ ముగిసింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం సాయంత్రం 5.30కు ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు సమావేశం సాగింది. ఈ సమావేశానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, తేజస్వి యాదవ్, డీ.రాజా, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్, కేజ్రీవాల్, ఫరూక్ అబ్దుల్లా, శరద్‌పవార్, కల్పనా సోరెన్, డీఎంకే నేత బాలు హాజరయ్యారు. ఎగ్జిట్ పోల్స్, లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో పాటు ఎన్నికల తరువాత అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండి కూటమి ఘనవిజయం సాధిస్తుందన్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే. ఇండి కూటమికి 295కు పైగా సీట్లు వస్తాయన్నారు. ఇది ఎగ్జిట్ పోల్స్ సర్వే కాదని, ప్రజలు చేసిన సర్వే అన్నారు. జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాలు

మిగతా 3 లో

తెలంగాణ ఉత్సవాలకు..
సోనియాగాంధీ దూరం

డాక్టర్ సలహా మేరకు పర్యటన రద్దు

టి మీడియా, జూన్ 1,హైదరాబాద్:

తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా వస్తారా? రారా? అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి ఆమె వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది.జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లికి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఈ వేడుకలకు సోనియా గాంధీ హాజరు కావడం లేదని

ఏఐసీసీ తెలిపింది. అనారోగ్యం కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఆదివారం సోనియా గాంధీ తెలంగాణకు రావాల్సి ఉంది. వైద్యుల సూచన మేరకు తెలంగాణ పర్యటనకు రాలేకపోతున్నట్లు వెల్లడించారు.

గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి, భట్టి భేటీ..

రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానం

టి మీడియా, జూన్ 2,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రం జూన్ 02, 2014న అవతరించిన విషయం అందరికీ తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు కలిసి రాజ్ భవన్ లో గవర్నర్ రాధా కృష్ణన్ ను కలిశారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు గవర్నర్ ను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆహ్వానించారు.

సంస్మరణ సభ

కీ॥శే॥ బొడ్డు శ్రీధర్ రెడ్డి గారు

జననం : 10-10-1972 మరణం : 23-05- 2024

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

2024, మే 22న హత్యకు గురి అయిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు
కీ॥శే॥ బొడ్డు శ్రీధర్ రెడ్డి గారికి అశ్రునయనలతో....

మాలో ఒక్కరుగా ఉంటూ... మా అందరితో నవ్వుతూ.. నవ్విస్తూ ఉండే మీ రూపం మా నుండి దూరమైననూ.. మీరు మాతో గడిపిన క్షణాలు.. మీ యొక్క మధుర జ్ఞాపకాలు మేము ఎన్నటికీ మరువలేము... దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... మీ జ్ఞాపకాలతో....

సంతాప సభ : జూన్ 02, 2024 ఆదివారం ఉ. 10 గంటలకు
లక్ష్మిపల్లి గ్రామం, చిన్నంబావి మం॥, వనపర్తి జిల్లా.

బీఆర్ఎస్ చిన్నంబావి మండల కమిటీ

వనపర్తి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

హైదరాబాద్‌లో ఇల్లు కొనే ప్లాన్ ఉందా?

ఈ ప్రాంతం మరో కోకాపేట అయ్యే అవకాశం

టి మీడియా,మే 31,హైదరాబాద్ బిజినెస్ బ్యూరో :

సొంత ఇల్లు.. ప్రతీ ఒక్క సామాన్యుడి కల ఇది. ఎప్పటికైనా సరే హైదరాబాద్‌లో ఇల్లు కొనుగోలు చేయాలని అనుకుంటుంటారు. దీనికోసం గట్టిగా పరిశోధన చేస్తారు. ఏ ప్రాంతంలో తక్కువ ధరకు లభిస్తుంది.? ఆ ప్రాంతం నివాసయోగ్యమైనదేనా.? ఎక్కడ కొనుగోలు చేస్తే.. మన భవిష్యత్తుకు భరోసాగా ఉంటుంది.? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతుకుతూ.. ఇంటి కోసం అన్వేషిస్తుంటారు కొందరు జనాలు. ఇక వారి కోసం ఓ అద్దిరిపోయే న్యూస్. హైదరాబాద్‌లోని ఈ ప్రాంతంలో ఇప్పుడు రియల్ ఎస్టేట్ 'బూమ్.. బూమ్' అంటోంది. మరో మాదాపూర్, హైటెక్ సిటీ.. అలాగే కోకాపేట, మణికొండ మాదిరిగా ఈ ప్రాంతం మిమ్మల్ని భవిష్యత్తు కోటీశ్వరులను చేస్తుంది. రియల్ ఎస్టేట్‌కు ఇప్పుడీ ప్రాంతం కొత్త డెస్టినేషన్ అని చెప్పొచ్చు.కొన్నేళ్ల విషయం పక్కనపెడితే.. ఇప్పుడు హైదంాబాద్ మహానగరంలో సెంట్ భూమి కొనాలంటేనే సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది. కోకాపేటలో ఒక్క చదరపు అడుగు రూ. 15 వేలు పలు కుతోంది. అంటే 1000 చదరపు గజాలు కొనాలంటే.. కచ్చితంగా రూ. కోటి యాబై లక్షలు పెట్టాల్సిందే. ఇక మణికొండ విషయానికొస్తే.. ఇక్కడ ఒక్కో చదరపు అడుగు రూ. 12,650గా ఉంది. దీన్ని బట్టి చూస్తే 1000 చదరపు అడుగులు కొనడానికి కోటి 30 లక్షలు ఖర్చు అవుతుంది. అయితే మీరు ఈ డబ్బుతో పాటు మరో రూ. 30 లక్షలు పెడితే.. ఫ్యూచర్ మణికొ ండ, కోకాపేటలో ఎక్కువ స్థలం కొనేయొచ్చు. ఈ విషయం మేము కాదండీ.. స్వయంగా రియల్ ఎస్టేట్ నిపుణులే చెబుతున్నారు.

కడప టూ బెంగళూరు.. ఇకపై 6 గంటల ప్రయాణం కాదు

మెట్రో ఫేజ్-2 విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు సేకరిస్తోంది. ఈ క్రమంలోనే అవుటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న అన్ని ఏరియాలు అభివృద్ధి చెందుతాయి. ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్‌లోని మిగతా ఏరియాలకు మెట్రోను విస్తరించే పనిలో పడింది రేవంత్ సర్కార్. ఈ నేపథ్యంలోనే ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు ఉన్న అన్ని ప్రాంతాలు డెవలప్ కానున్నాయి. ఘట్‌కేసర్, శంషాబాద్, తుక్కుగూడ, కొల్లూరు, నార్సింగి, శామీర్ పేట్, మేడ్చల్ సహా పలు ఏరియాల మీదుగా అవుటర్ రింగ్ రోడ్ వస్తే.. సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట, యాదాద్రి-భువనగిరి జిల్లాల్లో కొన్ని గ్రామాల రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలోకి వస్తాయి. అటు మల్కాపూర్, గిర్మాపూర్, పెద్దాపూర్, నాగపూర్, చింతల్‌పల్లి, ఇరిగిపల్లె, శివంపేట్, లింగోజిగూడ, కొత్తపేట సహా ఇంకొన్ని గ్రామాలు రీజనల్ రింగ్ రోడ్డులోకి వస్తాయి.

ఏ రూట్‌లో ఉండనుందంటే.?మరోవైపు హైవేల పక్కన ఏరియాల ధర ఎలా ఉందంటే.. శ్రీశైలం హైవేలో చదరపు అడుగు రూ. 1300, వరంగల్ హైవేలో చదరపు అడుగు రూ. 1400, బెంగళూరు హైవేలో చదరపు అడుగు రూ. 1600గా ఉన్నాయి. ఇలా ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ మధ్య వచ్చే ఏరియాల్లో మీరు పెట్టుబడి పెడితే.. ఫ్యూచర్‌లో భారీ లాభాలు పొందొచ్చు. కాగా, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ మధ్య ఏరియాలు ఫ్యూచర్‌లో డెవలప్ అయితే.. అప్పుడు చదరపు అడుగు ఒక్కొక్కటి రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు పలుకుతుంది. ఉదాహరణకు ఇప్పుడు గజం 10 వేలు చొప్పున 100 గజాలు 10 లక్షలకు కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో అది గజం రూ. 50 వేలు అయితే, సుమారు రూ. 50 లక్షల నుంచి రూ. కోటి వరకు వచ్చే ఛాన్స్ ఉంటుంది.

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

టీ మీడియా, జూన్ 1. వనపర్తి బ్యూరో :

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన వెంటకేశ్వర్ రెడ్డి, ఏఎస్సై పానగల్ , ఎస్. గోపాలరెడ్డి, ఏఎస్సై మదానాపూర్ , ఎం.చెన్నయ్య, హెడ్ కానిస్టేబుల్ పెద్దామందడి లను జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. నిన్నటితో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 35 సంవత్సరాల 4 నెలల 27రోజులు క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్మెంట్ పొందిన వారి కుటుంబ సభ్యులు,అడీషనల్ ఎస్పీ ఏఅర్ శ్రీ వీర రెడ్డి , డీఎస్పీ జె.వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పల్నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

మండిపోతున్న ఎండలు..

- 48 గంటల్లో 25 మంది పోలింగ్ అధికారులు మృతి

టి మీడియా,జూన్ 1,ఢిల్లీ :

తూర్పు భారత దేశంలో వారం రోజులు ఎండలు నిప్పుల వర్షాన్ని తలపిస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ యూపీ, హర్యానా వంటి రాష్ట్రాలో ఎండలు మండిపోతున్నాయి. గత నాలుగు రోజులుగా 50 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దీంతో బీహార్‌లో గత 48 గంటల్లో వేడిగాలుల కారణంగా కనీసం ఎనిమిది మంది పోల్ అధికారులు మరణించారు. జూన్ 1న జరగనున్న ఏడో దశ లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో మరో 10 మంది మరణించారని అధికారులు తెలిపారు. 18 మందిలో 11 మంది రోహతాస్ జిల్లాలో, ఆరుగురు భోజ్‌పూర్‌లో, ఒకరు బక్సర్‌లో ఎండల కారణంగా చనిపోయారు. అధికారుల ప్రకారం, గురువారం కూడా ఒడిశా 10, బీహార్ 8, జార?ండ్ 4, ఉత్తరప్రదేశ్ 1, రాజస్థాన్‌లో ఐదుగురు ఎండల కారణంగా చనిపోయారు. ఇప్పటివరకు కనీసం ఐదుగురు వేడి సంబంధిత మరణాలు నమోదయ్యాయి. రానున్న వారం రోజుల పాటు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఒడిశా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార?ండ్ వంటి రాష్ట్రాల్లో వేడిగాలులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

నకిలీ పత్తి విత్తనాల కలకలం..

- ఏపీకి చెందిన వాళ్ళదే కీలక పాత్ర..

టి మీడియా, జూన్ 1,ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:

ఉమ్మడి పాలమూరు జిల్లాలో నకిలీ పత్తివిత్తనాలు కలకలం రేపుతున్నాయి. ప్రతీఏటా వానకాలం సీజన్ ప్రారంభానికి ముందు పోలీసులు, వ్యవసాయ అధికారులు దాడులు చేస్తున్నా ఈ నకిలీకి కట్టడి పడటం లేదు. అసలు మూలాలు అన్వేషణను గాలికొదిలి కేవలం ఎరువులు, సీడ్ దుకాణాల్లో మాత్రమే తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు అధికారులు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో రెండు ప్రాంతాల్లో నకిలీ పత్తివిత్తానాలను పట్టుకోవడంతో రైతాంగం అందోళనలో మునిగిపోయింది.నకిలీ పత్తి విత్తనాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రైతాంగాన్ని కలవరపెడుతున్నాయి. వర్షకాలం సీజన్ ప్రారంభం కావడంతో దుక్కిదున్ని పంటలు వేద్దామనుకున్న అన్నదాతకు నకిలీ విత్తనాల భయం పట్టుకుంది. పోలీసులు టాస్క్ ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు సంయుక్తంగా నకిలీ నియంత్రణకు చర్యలుతీసుకుంటున్నామంటున్నప్పటికి మార్కెట్లో చలామణీ అవడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. నకిలీ విత్తనాలకు సంబంధించి మూలం ఏంటో తెలిసినప్పటికీ ఆ దిశగా చర్యలు ఉండడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఇటీవలే జిల్లాలోని రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు పట్టుబడడంతో అన్నదాతలు మరింత భయానికి గురవుతున్నారు. ఏప్రిల్ 24న మహబూబ్?నగర్ జిల్లా జడ్చర్ల మండలం గోప్లాపూర్?లో 221కేజీల బీటీ-3 రకం పత్తి విత్తనాలను టాస్క్ ఫోర్స్, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. అలాగే 27న కొడంగల్ మండలం హస్నాబాద్?లో 9.72క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు కలకలం సృష్టించడంతో రైతులు విత్తనాలు కొనుగోలు విషయంలో సందిగ్ధంలో పడుతున్నారు.

నకిలీ దందాలో వాళ్ళదే కీలక పాత్ర:

ఈ నకిలీ విత్తన మాఫీయాలో సంబంధించి మార్కెటింగ్?లో ఏపీకి చెందిన వారే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు అధికారుల విచారణలో తేలుతోంది. ఉమ్మడి జిల్లాలో దొరికిన రెండు ప్రాంతాల్లో నకిలీ విత్తనాల లింక్?లు ఏపీకి చెందినట్లు స్పష్టమైంది. జడ్జర్ల గోప్లాపూర్?లో పట్టుబడ్డ నిందితులు గుంటూరు నుంచి విత్తనాలు తెప్పించినట్లు ఒప్పుకున్నారు. ఇక కొడంగల్ హస్నాపూర్?లో నిందితులు సైతం ప్రకాశం జిల్లాకు చెందిన వేణుబాయి ఇక్కడే డంప్ చేశాడని చెప్పారు. అయితే వీరంతా గ్రామాల్లో కొందరికి డబ్బు ఆశ చూపి నేరుగా రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా గ్రామాల్లోకి నకిలీ విత్తనాలను భారీగా డంప్ చేసి అమాయక రైతులే లక్ష్యంగా వీటిని అంటగడుతున్నట్లు తెలుస్తోంది. ఇక అసలు నకిలీ గుట్టును వదిలేసి కేవలం పై పై తనిఖీలతో పోలీసులు, అధికారులు చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీధి కుక్కల స్వైర విహారం

- జంకుతున్న జనం, ద్విచక్ర వాహనదారులు
- గాయాలపాలైన ద్విచక్ర వాహనదారులు
- కుక్కల బెడద నుంచి రక్షించండి

టీ మీడియా, జూన్ 01, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని వీధి కుక్కలు స్వైర విహారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిధిలోని ఏ రోడ్డులో చూసిన కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. రాత్రిపూట ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారి యందు ప్రయాణించే ద్విచక్ర వాహన దారులను వెంబడించేటప్పుడు, వారు తప్పించుకునే ప్రయత్నంలో, అదుపుతప్పి కిందపడి గాయాలైన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయాలలో కుక్కలు సంచరిస్తూ వచ్చి పోయే వాహన దారులు,పాదచారులు వెంట పడి గాయపరుస్తున్నాయని, వీటి ఆగడాలకు హద్దు, అదుపు లేకుండా పోతున్నాయన్నారు.రాత్రివేళ అత్యవసర పనులపై బయటకు రావాలంటే, భయాందోళనకు గురి కావలసి వస్తుందని ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఏదైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందజేయాలి

టీ మీడియా, జూన్1, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి . తెలంగాణ రాష్ట్ర బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. చిన్నారెడ్డి ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ వారు నకిలీ విత్తనాలను అరికట్టి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జానవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :

బుద్ధారం గ్రామంలో ఉన్నటువంటి లైబ్రరీలో విశ్వవాణి గ్రామాభివృద్ధి సంఘం బుద్ధారం తరఫునుండి ఏప్రిల్ 25 నుండి జూన్ 1 వరకు గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మరియు అలాగే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందుకు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు విద్యార్థులు ప్రతి ఒక్కరూ సహకరించడం వలన ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. అలాగే బుద్ధారం గ్రామ ప్రజలకు పెద్దలకు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోశించిన బుద్ధారం వాజీద్ ను జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

సీజన్‌కు అనుగుణంగా అధికారులు స్పందించాలి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

టి మీడియా, జూన్ 1,కడప :

రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ కు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించాలని రైతులకు సరిపడన్ని పత్తి, వేరుశనగ, వరి విత్తనాలు, ఎరువులు, జీలగలు మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి కోరారు. శనివారం కడప జిల్లా రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతంగానికి సబ్సిడీ రూపంలో వేరుశనగ, పత్తి, వరి, జీలుగులు, ఆర్బికే కేంద్రాల ద్వారా అవసరమైన విత్తనాలు వెంటనే అందించెందుకు వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా మెటప్రాంతాలు సాగు చేసే పత్తి విత్తనాలు అధిక రేట్ల ను, బ్లాక్ చేసే విధానం కు అధికారులు చర్యలు తీసుకుని కంట్రోల్ చేయాలన్నారు. రైతులకు పెట్టుబడులకు అవసరమైన విధంగా బ్యాంకులు స్కేలాఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకు రుణాలు రైతులందరికి అందించాలన్నారు. ముందుగా భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు అవగాహన కలిగించి ఏ ఎరువులు వాడాలో అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. కౌలు రైతులకు భూ యజమానులకు సంబంధం లేకుండా గ్రామ సభల ద్వారా కార్డులు వెంటనే మంజూరు చేయాలన్నారు. అవకతవకలుగా ఉన్న భూ సర్వే ను రద్దుచేసి రైతుల సమక్షంలో గ్రామస్థాయి రెవెన్యూ అధికారులు రీ సర్వే చేసి గత పాసు పుస్తకాలను అనుసరించి సవరించాలన్నారు. రైతుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉన్న భూ సర్వే రద్దు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విత్తనాలు కొరత సందర్భంగా జరుగుతున్న రైతుల ఆందోళనలు ఆంధ్రప్రదేశ్ విత్తనాల కొరత జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ, మండల స్థాయిలో రైతులను చైతన్యపరిచి రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, దస్తగిరి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, వెంకటసుబ్బయ్య, చిన్న సిద్దయ్య, రామచంద్రారెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

జిల్లాలో విత్తనాల కొరత లేదు

- నకిలీ లు అమ్మితే కఠినచర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ శ్రీనివాస్

టి మీడియా, జూన్ 2, పెద్దపల్లి బ్యూరో :

సోషల్ మీడియాతో జరిగే తప్పుడు ప్రచారాలను నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులకు సరిపడా విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం రామగుండం సీపీ శ్రీనివాస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ%ఔ% జిల్లాలో విత్తనాల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో 353 మంది విత్తన డీలర్లు 400 వరకు దుకాణాల ద్వారా విత్తనాలను విక్రయిస్తున్నారని తెలిపారు. జిల్లాలో లక్షా 55 వేల మంది రైతులు 2లక్షల 80వేల ఎకరాలలో వానాకాలంలో పంటలు సాగు చేయనున్నారని, సాగుకు అవసరమైన విత్తనాల కంటే 50శాతం అదనంగా నిల్వలను ఉంచామన్నారు.రైతులు సాగుకు ముందే పచ్చిరొట్టతో భూసారాన్ని పెంచుకోవాలని, అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సన్నరకం వరి విత్తనాలు బీపీటీ, కేఎన్ఎం, ఎంటీయు రకాలు ఉన్నాయన్నారు. 134 రకాల పత్తి వెరైటీలలో 20రకాల వెరైటీలనే రైతులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో హెచ్‌టీ, బీటీ- 3 వెరైటీ విత్తనాలను నిషేధించినట్లు, అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఆధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. కల్తీ విత్తనాలను నిరోధించేందుకు టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. దుకాణం దారులు విత్తనాలు, ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ బోర్డుపై ప్రదర్శించాలని సూచించారు.జిల్లాలో విత్తనాల సమస్యలపై కాల్ సెంటర్లు నెం. 9573951060 ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. రామగుండం సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ%ఔ% ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో విత్తనాల కొరతపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని, వాటిని రైతులు నమ్మవద్దని కోరారు. నకిలీ విత్తనాలు అమ్మకుండా నిరంతరం నిఘా పెట్టినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు, పాత విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే అమ్మాలని, కల్తీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ విత్తనాలు రాకుండా టాస్క్‌ఫోర్స్ బృందాలచే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు అసత్య ప్రచారాలను నమ్మకుండా అనుమతి ఉన్న కంపెనీల రకాల విత్తనాలను కొనుగోలు చేసి రశీదులు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డితోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను సన్మానిస్తాం : మంత్రి జూపల్లి కృష్ణారావు

టి మీడియా, జూన్ 2,హైదరాబాద్ :

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో అమరవీరుల కుటుంబాలను సన్మానిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ సమాజాన్ని సంఘటితం చేసే శక్తి జయ జయ హే తెలంగాణ పాట అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది బిడ్డలు ప్రాణాలు అర్పించారని, అమరవీరుల ఆకాంక్షలకు భిన్నంగా గతంలో పాలన సాగిందన్నారు. వేడుకలకు సోనియాగాంధీ వస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. దశాబ్ది ఉత్సాహల ముగింపు వేడుకల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొవాలని కోరారు.

ఏసీబీ ట్రాక్ రికార్డ్..

5నెలల్లో 50మంది అధికారులపై కేసులు

టి మీడియా, జూన్ 1,హైదరాబాద్:

లంచం.. ఈ మాట వినిపిస్తే ఏసీబీ ప్రత్యక్షమవుతోంది. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్టీఏ ఇలా..ఏ శాఖ అయినా సరే.. డోన్ట్ కేర్ అంటోంది. లంచావతారులను ట్రాప్ చేసి మరీ పట్టుకుంటోంది. కన్నింగ్ ఆఫీసర్లకు జైలులో చిప్ప కూడు తినిపిస్తోంది. గత ఐదు నెలల్లో ఏసీబీ అధికారుల ట్రాక్ రికార్డ్ చూస్తే.. అక్రమార్కులు గజగజ వణికిపోతున్నారు.తెలంగాణలో అవినీతి అధికారులపై ఫోకస్ పెట్టింది ఏసీబీ. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వేటాడుతోంది. ఆదాయానికి మించి ఆస్తులు పోగేసిన వారిని టార్గెట్ చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి మరీ పట్టుకుంటోంది. ఐదు నెలల్లో దాదాపు 50కి మందికిపైగా అధికారులపై కేసులు ఫైల్ చేసింది. అక్రమాస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరావుకు చిప్పకూడు తినిపించారు ఏసీబీ అధికారులు. ఫిర్యాదుదారుడు, నిందితుడు.. ఇద్దరి నుంచీ డబ్బు వసూలు చేయడంలో ఉమామహేశ్వరరావు మార్కే డిఫరెంట్. ల్యాండ్ సెటిల్మెంట్ కేసుల్లో ఉమామహేశ్వరరావు బాగా దండుకున్నట్టు గుర్తించారు .ఈ కన్నింగ్ ఏసీపీకి 14రోజుల రిమాండ్ విధించి జైలుకు పంపించింది ఏసీబీ. విచారణకు ఉమామహేశ్వరరావు సహకరించడం లేదని ఏసీబీ అధికారులు చెప్తున్నారు.గత జనవరిలో హెచ్ ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను ట్రాప్ చేసి పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. హెచ్ఎండీఏలో కింగ్ మేకర్‌గా శివబాలకృష్ణ అక్రమ వసూళ్లతో కోట్లాది రూపాయలు కూడబెట్టాడు. డబుల్ రోల్-డబుల్ క్యాష్ పద్ధతిలో బిల్డర్లకు, రియల్టర్లకు, ఇన్‌ఫ్రా ఓనర్లకు, ల్యాండ్ వెంచర్ల యజమానుల ఫైల్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. బినామీల పేరుతో వందల ఎకరాలు కూడబెట్టాడు. ఈ అవినీతి తిమింగలాన్ని కూడా ఏసీబీ అధికారులు..జైలుకు పంపించారు.నాంపల్లి ఇరిగేషన్ కార్యాలయం దాడులు చేసి నలుగురు ఇరిగేషన్ అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఈఈ బన్సీలాల్‌తో పాటు ఇద్దరు ఏఈలు, సర్వేయర్‌ను ట్రాప్ చేశారు. నలుగురు ఇరిగేషన్ అధికారులను నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. హైదరాబాద్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఓ కేసు విషయంలో 3లక్షలు లంచం తీసుకుంటూ సీఐ వీరస్వామి, ఎస్సై షఫీ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.అవినీతి ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న %=టూ% కార్యాలయాలపై ఏసీబీ నజర్ పెట్టింది. లారీ, టాక్సీ డ్రైవర్ల గెటపుల్లో ఆఫీసుల్లోకి ఎంట్రీ ఇచ్చి అక్రమార్కుల భరతం పడుతున్నారు అధికారులు. మహబూబాబాద్? ఆర్టీఏ ఆఫీస్‌లో పని చేస్తున్న ఐదుగురు ప్రైవేట్ ఏజెంట్లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నగదు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్, మలక్‌పేట్, నాగోల్, అత్తాపూర్,బండ్లగూడ, మహబూబ్‌నగర్, సిద్ధిపేట ఆర్టీఏ కార్యాలయాల్లో సోదాలు చేశారు. పలువురు బ్రోకర్లతో పాటు అవినీతి అధికారులను అదుపులో తీసుకుని విచారించారు. మహబూబ్ నగర్, నల్లగొండ ఆర్టీఏ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసింది.కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రూ. 25వేలు లంచం తీసుకుంటూ మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి ఏసీబీ దొరికిపోయింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో 20 వేలు లంచం తీసుకుంటూ హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏసీబీకి చిక్కాడు. లంచం తీసుకుంటూ నల్గొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు దొరికాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆశాఖ, ఈశాఖ అనే తేడా లేకుండా అవినీతి అధికారుల భరతం పడుతోంది.

"జయంతి" వేడుకల్లో పాల్గొన్న బిజెపి ఇన్చార్జ

టీ మీడియా, జూన్1, గోదావరిఖని ప్రతినిధి:

హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని, బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నియోజకవర్గంలోని వివిధ హనుమాన్ ఆలయాలలో పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ భక్తి మార్గంలో నడిచే వారికి ఆంజనేయుడు ఆదర్శం అన్నారు. శ్రీరామచంద్రుడి ఆధారాభిమానాలు పొందినవాడు, సీతమ్మ జాడ కోసం ఎందరో రాక్షసులను వధించి లంకను కాల్చి రామసేతును నిర్మించి, లోక కళ్యాణార్థమై ధర్మం వైపు నిలబడి యుగయుగాలకు ఆదర్శ పురుషుడు దేశంలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, హనుమంతుని రూపం చిన్నతనంలోనే పసి మనస్సులలో ముద్ర పడిపోతుందన్నారు. అలాంటి ఆంజనేయుని ఆదర్శంగా తీసుకుంటే ఎలాంటి విపత్తునైనా తట్టుకొని నిలబడే శక్తి వస్తుందన్నారు. కొండగట్టు పుణ్యక్షేత్రం దర్శనం కు వెళ్లే భక్తులు ఎండకి తగు జాగ్రత్తలు తీసుకొని సంతోషంగా వెళ్లి క్షేమంగా ఇల్లు చేరాలని సూచించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు

- కౌంటింగ్ ప్రక్రియపైప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

టి మీడియా, జూన్ 1,హైదరాబాద్:

తెలంగాణలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్??తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఉండే ఏజెంట్లు, సిబ్బంది సెల్‌ఫోన్లు వినియోగించేందుకు అనుమతిలేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు.పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు వికాస్‌రాజ్. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో, అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10వేల మంది సిబ్బంది పాల్గొంటారని వివరించారు. ఇవాళ సాయంత్రం

ఎగ్జిట్‌ఫోల్స్?వెలువడే క్రమంలో కొన్ని రూల్స్ వెల్లడించారు. ఎగ్జిట్ ఫలితాల తర్వాత ఎలాంటి ర్యాలీలు, సభలకు అనుమతి లేదన్నారు వికాస్‌రాజ్. హైదరాబాద్‌లో ఓట్ల లెక్కింపు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు జి హెచ్ ఎం సి కమిషనర్ ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ చెప్పారు. 13 ప్రాంతాల్లో 16 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ ఎంపీ స్థానాలతోపాటు కంటోన్మెంట్ ఉపఎన్నికకు సంబంధించిన ఓట్లను ఇక్కడ లెక్కించనున్నారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటలలోపు కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. మూడు ప్రాంతాలు మినహా మిగిలిచ చోట్ల 18 నుంచి 21 రౌండ్లలోపు తుదిఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. ప్రతి రౌండులో మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ జరిగిన తీరును, పోలైన ఓట్లను పరిశీలిస్తారన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకుని వాటిని అబ్జర్వర్ల టేబుల వద్దకు తీసుకువస్తారన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి డేటా ఎంట్రీ చేస్తారన్నారు. ఆ డేటాను ఎన్నికల అధికారిక వెబ్ సైట్లో పొందుపరుస్తారు. వాటిని తిరిగి ప్రింట్ తీసి మరోసారి పరిశీలించి సంతకాలు చేసి సరైన డేటాను అందిస్తారు. దీంతో ఒక రౌండ్ పూర్తి అయినట్లు అని వివరించారు. ప్రతి రౌండులో ఇదేరకమైన ప్రాసెస్ ఉంటుందని తెలిపారు.

సభ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :

తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ సభ సందర్భంగా శనివారం సభా ఏర్పాట్లను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పరిశీలించారు.

అంగరంగ వైభవంగా హనుమంతరాయుని శోభాయాత్ర

టీ మీడియా,జూన్ 1, ఆత్మకూరు:

మున్సిపాలిటీ కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా, నేతాజీ నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున నుండి అభిషేకం నిర్వహించి, పూజాది కార్యక్రమాలు, ఆచార్యుల మంత్రోచ్ఛారణలతో నిర్వహించిన ఎన్ ఆర్ యువసేన నరసింహ, పురపాలక చైర్మన్ దంపతులు గాయత్రి రవి కుమార్ యాదవ్. అనంతరం హనుమాన్ విగ్రహానికి పాలాభిషేకం చేసి వడమాల, తమలపాకుల మాల వేసి శోభాయాత్రకు సిద్ధం చేశారు.అనంతరం మధ్యాహ్నం పిన్నంచర్ల భాస్కర్,జయప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ విగ్రహాన్ని వివిధ వేషధారణతో, మేళ తాళాల మధ్య, బాణాసంచా కాలుస్తూ, అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా,యువత అధిక సంఖ్యలో పాల్గొని, ఆనందోత్సాహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కల్లుగీత చైర్మన్ నాగరాజు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా,నల్గొండ శీను, తాండూర్ కిషోర్, గడ్డం శీను, దస్తగిరి,మణి వర్ధన్ రెడ్డి,తోట రవి, రఘు గౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసి అందజేసిన చిన్నారెడ్డి

టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :

బుద్ధారం గ్రామానికీ చెందిన మడ్డి శంకర్ గౌడ్ అత్తమ్మ వేముల గీతకు అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో దాదాపుగా 250,000 రూపాయాల ఎల్వోసి నీ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మెన్ జిల్లెల చిన్నా రెడ్డి చేతుల మీదుగా వారి కుమారుడికి ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుద్ధారం గ్రామానికీ గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్లగౌడ్ , మైలారం ప్రవీణ్ కుమార్ , ఘనపురం మండలం రాచాల దర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జలదిగ్బంధంలో మణిపూర్

ఐదుగురు మృతి

టి మీడియా, జూన్ 1,మణిపూర్ :

మణిపూర్ లో రెమాల్ తుపాను బీభత్సాన్ని సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ఐదుగురు మరణించారు. మరో 13మంది గాయపడ్డారు. లక్షలాది మందిపై వరదల ప్రభావం పడింది. ఇంఫాల్ నగరం నుంచి ప్రవహించే చాలా నదుల్లో నీటి మట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.స్థానిక మీడియా కథనం మేరకు %ొ% వరద బీభత్సానికి మే 28 నుంచి మే 31 వరకు వరుసగా ఐదుగురు మరణించారు. సహాయ, విపత్తు నిర్వహణ శాఖ శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం %ొ% రాష్ట్రంలో 255 గ్రామాలు, ప్రాంతాల్లో మొత్తం 1,26,950 మంది జలదిగ్బంధమయ్యాయి. 16,364 ఇళ్లు దెబ్బతిన్నాయి. వరదల్లో చిక్కుకున్న 20,504 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 522 హెక్టార్ల పంట ప్రాంతాలు నష్టపోయాయి. కొండ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో గత మూడు రోజుల్లో 292 కొండచరియలు విరిగిపడ్డాయి. బాధితుల కోసం 51 సహాయక శిబిరాలను ప్రారంభించినట్లు అధికారిక నివేదిక తెలిపింది. ఆదివారం నుంచి.. ఇంఫాల్ గుండా ప్రవహించే చాలా నదులలో నీటి మట్టాలు వేగంగా పెరిగాయి. రెండు ప్రధాన నదులు ఇప్పటికే ఇంఫాల్ తూర్పు, పశ్చిమ జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

సహాయ సామాగ్రి పంపిణీ

ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్ జిల్లాల్లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), ఇంఫాల్ వెస్ట్ జిల్లాలో వైమానిక దళం, నౌకాదళం, సైన్యాన్ని మోహరించారు. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, జిరిబామ్, నోనీ, కాంగ్పోక్పి, తమెంగ్లాంగ్, చందేల్, చురాచంద్పూర్, సేనాపతి, కక్చింగ్ సహా పలు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పంపిణీ చేశారు. ఇప్పటివరకు 969 మంది పురుషులు, 992 మంది మహిళలు, 601 మంది పిల్లలతో సహా మొత్తం 2,561 మందిని రక్షించినట్లు రెస్క్యూ మిషన్‌లో మోహరించిన అసోం రైఫిల్స్ తెలిపింది. అసోం రైఫిల్స్‌కు చెందిన పదహారు దళాలు.. మే 30న 2,050 మందికి, మే 31న 3 వేల మందికి ప్యాక్ చేసిన ఆహారాన్ని పంపిణీ చేశాయి.

వరద ప్రాంతాలను సందర్శించిన సిఎం..

ఇంఫాల్ పట్టణం, చుట్టుపక్కల వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి మట్టాలు నెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే ప్రధాన మార్కెట్ ప్రాంతాలు (ఎంజీ అవెన్యూ, తంగల్ బజార్, పానా) ఇంకా నీటిలోనే ఉండగా, బిష్ణుపూర్ జిల్లాలోని నాంబోల్.. వరదలకు ప్రభావితమైన జాబితాలో తాజాగా చేరింది. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినీత్ జోషితో కలిసి ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ ఇంఫాల్ లోని వరద ప్రభావిత పానా బజార్ ను సందర్శించారు.

సిఎం బీరెన్ సింగ్ ట్వీట్ చేస్తూ....

" రెమాల్ తుఫాను తరువాత మణిపూర్‌లో వరద పరిస్థితి గురించి గౌరవనీయ హోం మంత్రి శ్రీ అమిత్ షా నుంచి నాకు ఫోన్ వచ్చింది. పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. ఈ క్లిష్ట సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన అందించిన సహాయానికి, అచంచల నిబద్ధతకు మేం నిజంగా కృతజ్ఞులం. ఈ క్లిష్ట సమయంలో మణిపూర్ ప్రజలను ఆదుకున్న ప్రధాని మోడికి ధన్యవాదాలు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం రెమాల్ తుపాను బాధితులను ఆదుకోవాలన్న మీ అచంచల నిబద్ధతకు నిదర్శనం." అని పేర్కొన్నారు.

పడవ మునిగి 20 మంది మృతి

టి మీడియా, జూన్ 1,ఆఫ్ఘనిస్తాన్ :

ఆఫ్ఘనిస్తాన్‌లో నదిని దాటుతుండగా పడవ మునిగిపోవడంతో 20 మంది మృతి చెందారు. ఈ ఘటనను తాలిబాన్ అధికారి ధృవీకరించారు. మహ్మంద్ దారా జిల్లాలో నది దాటుతుండగా పడవ మునిగిపోవడంతో మహిళలు, చిన్నారులు సహా 20 మంది మరణించారని నంగర్‌హర్ ప్రావిన్స్‌లోని సమాచార మరియు సాంస్కృతిక శాఖ ప్రాంతీయ డైరెక్టర్ ఖురైషీ బద్లోన్ తెలిపారు. గ్రామస్తుల ప్రకారం, పడవలో 25 మంది ప్రయాణిస్తున్నారని, వారిలో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డారని బద్లోన్ తెలిపారు. ఒక పురుషుడు, ఒక మహిళ, ఇద్దరు అబ్బాయిలు మరియు ఒక అమ్మాయితో సహా ఇప్పటివరకు ఐదు మృతదేహాలను వెలికితీసినట్లు నంగర్హార్ ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రాంతానికి వైద్య బృందాన్ని, అంబులెన్స్‌లను పంపినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు వివరాలను అందించలేదు. రక్షణ సిబ్బంది ఇతర మృతదేహాల కోసం వెతుకుతున్నారని చెప్పారు. గ్రామాలు మరియు స్థానిక మార్కెట్ల మధ్య ప్రయాణించడానికి స్థానికులు ఇక్కడ తయారు చేయబడిన పడవలను తరచుగా ఉపయోగిస్తూ ఉంటారు.

పరువు నష్టం కేసులో సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌లకు బెయిల్

టి మీడియా,జూన్ 1,బెంగళూరు :

పరువు నష్టం కేసులో కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు, డిప్యూటీ సిఎం శివకుమార్‌లకు ఊరట లభించింది. బిజెపి ప్రధాన కార్యదర్శి కేశవ ప్రసాద్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు వీరిద్దరికీ శనివారం బెయిల్ మంజూరు చేసింది. కాగా, గత బిజెపి ప్రభుత్వం అన్ని పనుల్లో 40 శాతం కమిషన్ వసూలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేపర్‌లలో ప్రకటనలు ఇచ్చింది. అలాగే వివిధ పనులు కోసం బిజెపి సర్కార్ అవినీతి రేటు కార్డులు నిర్ణయించిందంటూ ఆరోపిస్తూ పోస్టర్లను కూడా ముద్రించింది. ఇక ఈ పోస్టర్లు, ప్రకటనలపై బిజెపి నేతలు కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. అప్పటి ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై సహా తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని బిజెపి పార్టీ ఆరోపించింది. ఈమేరకు సిద్ధరామయ్య, శివకుమార్‌తోపాటు రాహుల్‌గాంధీలపై.. బిజెపి ఎమ్మెల్సీ, ప్రధాన కార్యదర్శి కేశవ్ ప్రసాద్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా సిద్ధరామయ్య, శివకుమార్ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు. కోర్టు వీరిద్దరికీ బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

- పూరి సురేష్ శెట్టి సేవలకు గుర్తింపుగా డాక్టరేట్

టీ మీడియా, మే 1, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పూరి సురేష్ శెట్టి డాక్టరేట్ పొందిన సందర్భంగా శనివారం వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో షాలువా కప్పి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంబటి స్వామి, పూదురు పవన్ కుమార్ లు మాట్లాడుతూ సురేష్ శెట్టి కరోనా కాలం లో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషెంట్స్ దగ్గరికి వెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేశారని వారు చెప్పారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును, నిత్యవసర వస్తువులు, పలు రకాల సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవా సమితి , వాసవి క్లబ్ ద్వారా సేవలు అందించారని వారు వెల్లడించారు. ఆయన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టర్ రేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనం సత్కరించారని వారు చెప్పారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ కు గౌరవ సలహా దారులుగా సేవలు అందిస్తున్నారని వారు చెప్పారు. భవిష్యత్తు లో ఆయన మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు డి. రవి ప్రసాద్ కాటేపాగ ఉస్సేన్, కానమోని ఆంజనేయులు, కార్యదర్శి కడమంచి శేఖర్, సాయి రాం తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

మొదటి పేజీ తరువాయి

ఇండియా కూటమికి 295కు పైగా సీట్లు వస్తాయి

ఖర్గే నివాసంలో ముగిసిన కీలక నేతల భేటి



దేశంలో విప్లవం తెస్తాయన్నారు అఖిలేశ్ యాదవ్. ఎగ్జిట్ పోల్స్‌పై జరిగే చర్చలో పాల్గొనాలని కూడా ఇండి కూటమి నేతలు నిర్ణయించారు. లోక్ సభ ఎన్నికలకు తుదిదశ పోలింగ్ జరుగుతున్న వేళ ఈ సమావేశం జరగడం దేశ వ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. దీనిపై పలువురు నేతలు చర్చించుకుంటున్నారు. కేజ్రీవాల్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జూన్ 2న కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ ముగియడంతోసమావేశం నిర్వహించారు.దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోరు ముగిసింది. ఏప్రిల్ 1న ప్రారంభమైన మొదటి దశ పోలింగ్ జూన్ 1తో ముగిసింది. మొత్తం ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు శనివారం సాయంత్రం 6 గంటలతో పోలింగ్ ముగిసింది. తుది దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ నియోజకవర్గాలతో పాటు, ఒడిశాలోని 42 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలోనే ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఇండి కూటమిల మధ్య హోరాహోరీగా ఈ ఎన్నికల మహా సంగ్రామం సాగింది. దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ, మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి.

కన్నీళ్లు..పన్నీళ్లు

"వీరుల్నిగన్న అవని
తెలంగాణ జనని.
సిరులు కురిసే మాగాణి,
మనులు మాణిక్యాల
భరణి,
మోదుగ పూల ధరణి ..!
సింగరేణి బొగ్గు గనుల
సౌధం..
కృష్ణ, గోదారి అలల
సా ం బ, వ ం ,
రామప్పశిల్పసౌంధర్య వైభవం..
నా కోటిరతనాల తెలంగాణ.
.!!
ఉద్యమాల పురిటిగడ్డ,
వీరతిలకం దిద్దిన పోరుగడ్డ.
ఈ మట్టికి పొగరెక్కువ..
ఈనీటికి తెగువెక్కువ,
ఈ గాలికి సొగసెక్కువ.
తరగని సిరులున్న జగం,
హరిత వర్ణ సోయగం..!!!
పీడిత జనవిముక్తికై ..
భూమి భుక్తికోసం ఎట్టిని దనుమాడి,
దొరల పీడనకు ఎదురొడ్డిన పోరుగడ్డ.
గుండుకు గుండెనిచ్చిన రణధీరులు..
జాగీందారులపై తిరగబడ్డ వరి కంకులు,
నాజీనిజాంను బొందపెట్టిన
వీరతెలంగాణ,
జనవినాథ జనగీతం
నా తెలంగాణం ..!!!!
నేతల వాతలతో దగాపడ్డ నేల కోసం,
అరవై ఏళ్ల పోరాటం.. వేలాదిమంది వీరుల ప్రాణార్పణం..
సింధించిన నాలుగుకోట్ల కలల సాకారం.
మురిసెను తెలంగాణ జనమోములు..!!!!
అడాశలే.
కాలం ఎదురీదింది,
కొత్త బంగారులోకంలో.
ఆశలపల్లకి,
గాలిలో తేలియాడింది.
నియంతృత్వ పోకడలు..
ఫోన్ టాపింగ్ పాలనలు.
అవినీతిచీడలు,
అప్పుల కుప్పలు.
ప్యాకేజీలు..లీకేజీలు..
కలలైన కొలువులు,
ఇంకిన నిరుద్యోగి కన్నీళ్లు..
త్రిశంకు స్వర్గంలో ఉద్యోగులు..
పదేళ్ల బంగారు పంజరంలో కోటి ఆశలు చిగురించలే.
గాయపడిన హృదయాలు..
శిథిలమవుతున్న బతుకులే..!!!!
నియంతృత్వానికి పాతరేసిన
ఓ ప్రజాస్వామ్యమా..?!
ఇన్నేళ్లు కార్చింది కన్నీళ్లే,
ఇకనైనా కురవాలి పన్నీళ్లు..!!!!!
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలతో.

మీ.. డి.కృష్ణయ్య(హిమబిందు), వీపనగండ్ల

పారిశుద్ధ్య కార్మికులను గౌరవించండి

టీ మీడియా,జూన్ 1, గోదావరిఖని ప్రతినిధి:

ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రధాన పాత్ర పోషించే పారిశుద్ధ్య వృత్తిని స్వీకరించే వారిని గౌరవించుకోవాలని, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ప్రజలను కోరారు. సుదీర్ఘకాలం రామగుండం నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా పనిచేసి పదవి విరమణ పొందిన పర్శ బతుకమ్మ, రాసకట్ల వెంకటమ్మలకు శనివారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎక్కువమంది అయిష్టత వ్యక్తం చేసే పారిశుద్ధ్య వృత్తిని స్వీకరించి పనిచేయడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. పారిశుద్ధ్య వర్కర్లకు సాధ్యమైనంత త్వరగా పదవి విరమణ ప్రయోజనాలు అందజేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన మరో ఉద్యోగి రాసకట్ల వెంకటమ్మ అనారోగ్య కారణాలతో ఈ కార్యక్రమానికి రాలేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులను సన్మానించారు. విధి నిర్వహణలో వారు చేసిన సేవలను కొనియాడారు. వారి భావి జీవితం బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, సూపరిడెంట్ మనోహర్, వర్కర్స్ యూనియన్ నాయకులు యాకయ్య, మురలీధర్ రావు ,మంథని లింగయ్య, వేల్పుల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది వేడుకల్లో పాల్గొనడం లేదు

సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ లేఖ

టి మీడియా,జూన్ 1,హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అవతరన సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమని, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నానని చెప్పారు. ఇకనైనా వైఖరిని మార్చుకుని సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్థూపమని కేసీఆర్ తెలిపారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలబడిపోయిందని అన్నారు. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికి జరిగిన చారిత్రాత్మక ప్రయత్నమే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అని చెప్పారు. పార్లమెంటరీ రాజకీయ పంథాలో, శాంతియుత మార్గంలో తెలంగాణ సాధన లక్ష్యంగా టీఆర్ఎస్ ఏర్పడటం తెలంగాణ ఉద్యమంలో మేలుమలుపు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపైనా ఆ లేఖలో కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జై తెలంగాణ అనే నినాదాన్ని పలకలేదని.. తెలంగాణ ప్రజలకు ప్రాణ సమానమైన జై తెలంగాణ నినాదాన్ని నోటినిండా పలకలేని మీ మానసిక వైకల్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారని తెలిపారు. ఇక ముందైనా తెలంగాణ వ్యతిరేక మానసికత నుంచి బయటపడి జై తెలంగాణ అని నినదించే వివేకాన్ని తెలంగాణ సమాజం మీ నుంచి కోరుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి అయ్యి ఆరు నెలలవుతున్నా ఇప్పటివరకు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించకుండా, శ్రద్ధాంజలి ఘటించకుండా తెలంగాణ మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. మీ ప్రవర్తనతో, మీ పార్టీ ప్రవర్తనతో కాంగ్రెస్ ఇప్పటికీ మారలేదు.. ఇక మారదు.. ఇక ముందు మారే అవకాశం లేదని స్పష్టమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతున్నది ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని.. బీఆర్ఎస్ పార్టీతో సహ ఉద్యమకారులు, తెలంగాణ వాదులు అభిప్రాయంగా ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిరసిస్తూ.. మీరు నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని తెలియజేయడానికి విచారిస్తున్నామని అన్నారు. ఇక ముందైనా ఇటువంటి వైఖరిని మానుకొని నిజమైన ప్రగతి కోసం, సంక్షేమం కోసం ప్రయత్నిస్తారని, ఎన్నికల వాగ్దానాలన్నీ త్వరగానే నెరవేరుస్తారనీ ప్రజల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నామని అన్నారు.